# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :281 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 18-01-2025 | పేజీలు:4 వెల: 2.00


## హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

హైదరాబాద్: హైదరాబాద్ నడిబొడ్డు అఫ్జల్ గంజ్‌లో కాల్పులు కలకలం రేపాయి. బీదర్ పోలీసులపై ఏటీఎం దొంగల ముఠా కాల్పులు జరిపింది. పోలీసులపై మూడు రౌండ్లు ÷రిరగ్ చేసిన దుండగులు అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. సమాచారం అందుకున్న లోకల్ పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునేందుకు వేట కొనసాగిస్తున్నారు. ఉదయం కర్ణాటకలోని బీదర్‌లో ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్‌పై దొంగల ముఠా కాల్పులు జరిపారు. ఈ కాలుల్లో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందారు. డబ్బులతో పరారైన దొంగల ముఠా హైదరాబాద్?కు వచ్చారు. సమాచారం అందుకున్న బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్?కు వచ్చారు. అఫ్జల్ గంజ్?లో తలదాచుకున్న దొంగలు బీదర్ పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ బస్ క్లీనర్ గాయపడ్డట్లు సమాచారం. పోలీసుల నుండి తప్పించుకునేందుకు మూడు రౌండ్ల కాల్పులు జరిపిన దొంగల ముఠా.. పక్కనే ఉన్నా ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన సిటీ పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు.

# పెట్టుబడులకు స్వర్గధామం భారత్..



న్యూఢిల్లీ,భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. దేశంలోని ఆటో రంగం వృద్ధికి..మధ్య తరగతి ప్రజల యొక్క కలను నెరవేర్చడంలో దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ ఎంతో సహకారించారని అన్నారు. ఇక, పెట్టుబడులకు భారత్ స్వర్గధామం.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందిస్తున్నామని తెలిపారు. అలాగే, ప్రతీ పెట్టుబడిదారుడికి భారత్ అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని నరేంద్ర మోడీ వెల్లడించారు. ఇక, భారత్‌లో గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. మేక్ ఇన్ ఇండియాతో దేశంలో ఆటో మొబైల్ పరిశ్రమ అభివృద్ధిలో కీ రోల్ పోషిస్తుందన్నారు. ఈ దశాబ్దం చివరి వరకు ఎలక్ట్రిక్ వెహికిల్స్ అమ్మకాలు 8 రెట్లు పెరగనున్నాయి. అయితే, గత ఐదేళ్ల క్రితం ఆరంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ. 8 వేల కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయగా.. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఈవీ బస్సులు నడుస్తున్నాయని ప్రధాని మోడీ చెప్పారు. అయితే, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలతో పాటు మధ్య తరగతి జనాభా పెరుగుదలతో భారతదేశం ఆటో రంగాన్ని ముందుకు తీసుకు వెళ్తుందన్నాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కాగా, దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ఏరియాల్లో ఛార్జింగ్ పాయింట్లను సైతం ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోడీ చెప్పారు.

# పెట్టుబడుల సమీకరణే లక్ష్యం..

హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లారు. గురువారం రాత్రి సింగపూర్‌కు చేరుకున్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు అక్కడ పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. తొలుత సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాల నుంచి ఇరువురు చర్చించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇంధనం, నీటి నిర్వహణ, నదుల పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య- నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కులు మొదలైన వాటిపై చర్చించారు. చాంగిలో సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని మరో టీమ్ సందర్శిస్తోంది. ఈ నేపథ్యంలో సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్-(ఐటీఈ)ని రేవంత్ టీమ్ సందర్శించనుంది. సింగపూర్ నైపుణ్యం అభివృద్ధికి ఐటీఈ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయనుంది. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేలా ఐటీఈతో ఒప్పందం కుదుర్చుకోనున్నారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రేవంత్ సర్కార్ అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో అక్కడ జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోనున్నారు. 18న సింగపూర్ తెలంగాణ కల్చరల్ సొసైటీ ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో స్థానిక తెలుగు వారిని ముఖ్యమంత్రి బృందం కలవనుంది. సింగపూర్ పర్యటన అనంతరం రేవంత్ టీమ్ 20న దావోస్‌కు చేరుకుంటుంది. 20 నుంచి 22 తేదీ వరకు 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025'లో పాల్గొంటుంది. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గతేడాది దావోస్



పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ. 40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. అమెజాన్ సహా ఇతర పేరు పొందిన కంపెనీలు తమ గ్లోబల్ సెంటర్లకు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎన్నుకున్నాయి. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందర్నీ ఆకర్షిస్తున్న విషయం తెల్సిందే.

# ఢిల్లీ ఎయిమ్స్ వెలువల రోగులను కలిసిన రాహుల్ గాంధీ..

న్యూఢిల్లీ, దేశంలోని సుదూర ప్రాంతాల నుండి ప్రజలు చికిత్స కోసం ఎయిమ్స్ ఢిల్లీలోని ఎయిమ్స్ కు వస్తున్నారు. శీతాకాలంలో దేశ రాజధానిలో పరిస్థితి మరింత దిగజారుతుంది. సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల, రోగులు, వారి కుటుంబ సభ్యులు బహిరంగ ప్రదేశాలలో చలిని భరించాల్సి వస్తుంది. ఈ సమస్యలకు సంబంధించి, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ వెలుపల రోగులను కలవడానికి చేరుకున్నారు. ఇక్కడ రాహుల్ రోగుల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. దీనితో పాటు, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగుల పట్ల కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని రాహుల్ విమర్శించారు. ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ రాత్రిపూట ఫుట్‌పాత్‌లు, సబ్‌వేలపై పడుకున్న చాలా మందితో రాహుల్ మాట్లాడారు. అందుకు సంబంధించిన చిత్రాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. వ్యాధుల భారం, తీవ్రమైన చలి, ప్రభుత్వ అసహనం మధ్య, ఈరోజు నేను ఎయిమ్స్ వెలుపల రోగులను, వారి కుటుంబాలను కలిశాను. వారు సుదూర ప్రాంతాల నుండి చికిత్స కోసం వచ్చారు. చికిత్సకు వెళ్లే దారిలో తాను రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై, సబ్‌వేలపై పడుకోవాల్సి వస్తోందని రాహుల్ అన్నారు. చల్లని నేల, ఆకలి, అసౌకర్యాలు ఉన్నప్పటికీ, మనం ఆశ జ్వాలను వెలిగిస్తూ అక్కడే కూర్చున్నాము. కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు రెండూ ప్రజల పట్ల తమ బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యాయని రాహుల్ సోషల్ మీడియాలో రాశారు. రాహుల్ సోషల్ మీడియాలో ఒక ఫోటో షేర్ చేశారు. అందులో చాలా మంది రోగులు నేలపై పడి ఉన్నారు. రాహుల్ రోగుల



యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను విన్నవించారు. దీనితో పాటు, రాహుల్ కొంతమంది రోగుల మందుల ప్రిస్క్రిప్షన్లను తీసుకొని దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించాడు. రాహుల్ గాంధీ సామాన్య ప్రజలతో సంభాషించగలిగే ప్రదేశాలను నిరంతరం సందర్శిస్తున్నారు. దీనికి ముందు రాహుల్ ఢిల్లీలోని 100 సంవత్సరాల పురాతనమైన కెవెంటర్స్ స్టోర్‌ను సందర్శించారు. అక్కడ ఆయన సిబ్బందితో మరియు అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. అంతకుముందు, రాహుల్ గాంధీ జనవరి 14న రాజధానిని సందర్శించిన వీడియోను పంచుకున్నారు. రాహుల్ ఈ సందర్శనలన్నీ ఢిల్లీ ఎన్నికలతో ముడిపడి ఉన్నాయని, దీని ద్వారా రాహుల్ ఢిల్లీ ప్రజలను చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కొందరు విమర్శలు చేస్తున్నారు.

# చంద్రబాబు అనుభవంతో ఏడు నెలల పాలన అద్భుతం..



కర్నూలు : చంద్రబాబు అనుభవం వల్ల కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలన అద్భుతంగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు టీజీ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఏపీలో కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టులే వేగంగా ముందుకు వెళ్తున్నాయన్నారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాటం మొదలు పెట్టింది తానేనని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ గుర్తు చేశారు. రాయలసీమ ప్రాంతం వెనకబడిందని ఆధారాలతో సహా పొలిటికల్ పార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో దివంగత నేత ప్రణబ్ ముఖర్జీ మాకు పూర్తి మద్దతు తెలిపిన విషయాని గుర్తు చేశారు. తెలంగాణ విభజనకు అప్పటి సిఎం రోశయ్య మద్దతు తెలపలేదని చెప్పారు. విభజన నేపథ్యంలో ట్యాంకు బండ్ పై విగ్రహాలు పగలకొడుతున్నప్పుడు శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహం పగలగొట్టే ముందు మాపై దాడి చేయండని కోరాను. వెంటనే ఆందోళన కారులు మమ్మల్ని గౌరవించి వెనక్కి వెళ్ళారన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు చేసే దిశగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చర్యలు మొదలు పెట్టాలన్నారు. విభజన హామీల అమలుకు తెలంగాణ పొలిటికల్ పార్టీలు కూడా సహకరించాలన్నారు. తద్వారా వెనుకబడిన ఏపీ అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. వీటివల్ల ఉభయ తెలుగు రాష్ట్రాలు లాభపడతాయన్నారు. ఏపీలో కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టులే వేగంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ముఖ్యమైన ప్రాజెక్టులపై దృష్టి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో ట్యాక్స్ లు కడుతున్నారు. అందులో మనకు రావాల్సిన షేర్లు, జీఎస్టీ రావడం లేదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీనిపై చొరవ తీసుకోవాలని కోరారు. సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జితో ప్రాజెక్టు చేపట్టాలని కేంద్ర మంత్రి గడ్కారిని కోరాను. అందుకు గడ్కారి ఓకే అన్నారని తెలిపారు. కానీ గత ప్రభుత్వం అందుకు ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల ఆ ప్రాజెక్టు వెనక్కి వెళ్లిందన్నారు. రాయలసీమ డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామన్నారు. గత ప్రభుత్వం అనుమతి లేకుండా పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టిందని, దీంతో ఆ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిందన్నారు. భారీగా ప్రజాధనం వృథా అయిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో పారిశ్రామిక విప్లవం వస్తోందన్నారు. నా కుమారుడు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సీమలో ప్రాజెక్టుల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఆయకట్టు మొత్తానికి నీరందించేలా కాలువల పనులు చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు. వైసీపీ, వామపక్ష పార్టీలు ఇంకా నిషాలో ఉన్నారు. కేంద్ర పెద్దల నిర్ణయం మేరకే రాష్ట్ర నాయకత్వ మార్పు ఉంటుందన్నారు. బీజేపీ పెద్దలు.. మెగాస్టార్ చిరంజీవి స్నేహ పూర్వకంగా ముందుకు వెళ్తున్నారు. తదుపరి విషయాలు తనకు తెలియవన్నారు. ఆర్యవైశ్యులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. డోన్ టీడీపీ నాయకుడిపై దాడిచేసిన వారిని రెండు రోజుల్లో అరెస్టు చేయాలి.. లేకుంటే ఆందోళనలు మొదలు పెడతామన్నారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్నూల్ కు హైకోర్టు బెంచ్ గతంలోనే వచ్చేది. కానీ కొంతమంది న్యాయవాదులు ఆందోళనలు చేయడం వల్ల ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తుందన్నారు. చంద్రబాబు సానుకూలంగా ఉన్నారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని, సీమ ప్రజల కళ నెరవేర్చాలని టీజీవి సూచించారు.

# పోలీసులు 32 ప్రశ్నలు సంధించారు.. అన్నింటికీ సమాధానం చెప్పా!



హైదరాబాద్,బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో విచారణకు శుక్రవారం హాజరయ్యారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే తన అడ్వకేట్‌తో కలిసి స్టేషన్ లోపలికి వెళ్లారు. ముందుగా అడ్వకేట్‌ను పోలీసులు అనుమతించలేదు. ఉన్నతాధికారుల అనుమతితో పోలీసులు లోపలికి అనుమతించారు. కౌశిక్ రెడ్డిని మాసబ్ ట్యాంక్ పోలీసులు గంటపాటు విచారణ చేశారు. పోలీసులు 32 ప్రశ్నలు అడిగి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నాపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలపై ప్రశ్నిస్తే.. నాపై కేసులు పెడుతున్నారు. అయినా కూడా నేను భయపడను. 420 హామీలు, 6 గ్యారెంటీలపై ప్రశ్నిస్తునే ఉంటాను. డిసెంబర్ 4న నేను బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్ళాను. బంజారాహిల్స్ ఏసీపీ అపాయింట్మెంట్ తీసుకొని వెళ్ళాను. నా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఫిర్యాదు చేయడానికి పోతే నాపై కేసులు పెట్టారు. నేను ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించారు. 'పండుగ రోజు కూడా నన్ను దొంగ లాగ అరెస్ట్ చేసి తీసుకుపోయారు. ఈరోజు మాసబ్ ట్యాంక్ పోలీసులు 32 ప్రశ్నలు సంధించారు. అడిగిన ప్రశ్నే అడిగారు. నేను అన్నిటికీ సమాధానం చెప్పాను. విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తా. నేను చేసిన తప్పేమీ లేదు' అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. గతేడాది డిసెంబర్ 4న ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కౌశిక్ రెడ్డి వెళ్లారు. సీఐ వాహనానికి తన వాహనం అడ్డుపెట్టి.. అనుచరులతో హల్‌చల్ చేశారు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడని ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.

# ఈ ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతోంది : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం సర్వే జోరుగా సాగుతోంది. జనవరి 26 నుంచి కొత్త కార్డులు ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది రేవంత్ సర్కార్. దీనికి సంబంధించి ఇంటింటికి వెళ్లి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు అధికారులు. లబ్దిదారుల వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేస్తున్నారు. ఈనెల 20లోపు సర్వే పూర్తి చేసి లబ్దిదారులకు లిస్టు రెడీ చేయనున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ రియాక్ట్ అయ్యారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మంది ఉన్నారు. ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులున్నాయన్నారు. గడిచిన పదేళ్లు రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారు, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త ఇది. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదన్నారు. ఈ విషయంలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని, ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే దానిని నమ్మవద్దని సూచన చేశారు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తాయన్నారు. పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు మంత్రి పొన్నం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు



12 వేలు ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇక రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం కచ్చితంగా ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు. కరీంనగర్ జిల్లా ఇందుర్తిలో మీడియాతో మాట్లాడారు సదరు మంత్రి.

### కంగనా 'ఎమర్జెన్సీ'కి వ్యతిరేకంగా పంజాబ్‌లో నిరసన

చండీఘడ్: సినీ నటి కంగనా రనౌత్ నటించిన ఎమర్జెన్సీ చిత్రం ఇవాళ రిలీజ్ అవుతున్నది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తీశారు. అయితే ఆ ఫిల్మ్ రిలీజ్‌ను వ్యతిరేకిస్తూ ఇవాళ పంజాబ్‌లో సిక్కులు ఆందోళనకు దిగారు. అమృత్‌సర్‌లోని ఓ సినిమా హాల్ వద్ద భారీ సంఖ్యలో ఎస్‌జీపీసీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని ఎస్జీపీసీ పంజాబ్ సర్కార్‌ను కోరింది. పంజాబ్‌లోని అన్ని సినిమా హాళ్లలో షోలను రద్దు చేయాలని కోరింది.

# కర్ణాటక కాంగ్రెస్‌లో కోల్డ్‌వార్.. కేపీసీసీ పోస్టుపై కొనసాగుతున్న ఉత్కంఠ!

హైదరాబాద్,కర్ణాటక కాంగ్రెస్ నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. కేపీసీసీ అధ్యక్షు పదవీపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో మరో మంత్రి మాటల యుద్ధానికి దిగారు. నాయకులు ఇష్టానుసారం మాట్లాడరాదని ఇటీవలే హైకమాండ్ ఆదేశించినా పట్టించుకునే పరిస్థితి అక్కడ కనపడటం లేదు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కేపీసీసీ అధ్యక్ష పదవీ మార్కెట్లో దొరకదన్నారు. మనం పార్టీకి చేసిన సేవలు, శ్రమను గుర్తించి సరైన పదవి ఇస్తారని తెలిపారు.

కానీ, కొందరు మాత్రం మీడియా ముందుకు వచ్చి పదవి కావాలని అడుగుతున్నారని డీకే శివకుమార్ అన్నారు. ఇక, పార్టీలో అందరూ క్రమశిక్షణతో ఉండాలని రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామయ్య సూచించారని డీకే శివ కుమార్ తెలిపారు. పార్టీని నేనొక్కడే కాదు, కార్యకర్తలు, ప్రజలు కలిసి గెలిపించారని చెప్పుకొచ్చారు. అలాగే, జై భీమ్ సమావేశాల నిర్వహణ పరిశీలనకు ఇన్‌చార్జి సుర్జేవాలా ఈరోజు (జనవరి 17) బెళగావికి వస్తున్నారని పేర్కొన్నారు. మీరు ప్రశ్నలు ఏమైనా ఉంటే ఆయనను అడగాలని నేతలకు డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ సూచించారు. మరోవైపు, కేపీసీసీ నుంచి నోటీసులు అందుకున్న మంత్రి సతీష్ జార్కిహొళి మాట్లాడుతూ.. ఆ నోటీసులు ఇచ్చినప్పటికీ ఏం కాదన్నారు.



దీనికి స్పష్టమైన సమాధానం అధ్యక్షుడికి ఇస్తానన్నారు. కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష రేసులో ఉన్నానని నేను ఎక్కడా చెప్పలేదు.. ఇక, తన మాటల వల్ల ఎవరికీ ఇబ్బంది కలగలేదు.. నేను చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని ఆయన తెలిపారు. అయితే, కాంగ్రెస్‌లో ప్రస్తుత పరిణామాలపై భారతీయ జనతా పార్టీ సెటైరికల్ కామెంట్స్ చేసింది. కాంగ్రెస్‌లో ఇలాంటివి కొత్తేమీ కాదని వెల్లడించింది.

## సంపాదకీయం

శనివారం 18-01-2025

# ఐసీజే వైపు... ద్వీపదేశాల చూపు

కట్టుతప్పిన మానవ చర్యలతో వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్నాయి. దాంతో భూగోళం అంతకంతకు వేడెక్కిపోతోంది. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఈ శతాబ్దం చివరినాటికి భూ ఉష్ణోగ్రత 2.8 నుంచి 3.1 సెల్సియస్ డిగ్రీల మేర పెరిగిపోతుందని ఐక్యరాజ్యసమితి వాతావరణ కార్యక్రమ సంస్థ(యూఎన్ఈపీ) తీవ్రంగా హెచ్చరించింది.కట్టుతప్పిన మానవ చర్యలతో వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్నాయి. దాంతో భూగోళం అంతకంతకు వేడెక్కిపోతోంది. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఈ శతాబ్దం చివరినాటికి భూ ఉష్ణోగ్రత 2.8 నుంచి 3.1 సెల్సియస్ డిగ్రీల మేర పెరిగిపోతుందని ఐక్యరాజ్యసమితి వాతావరణ కార్యక్రమ సంస్థ(యూఎన్ఈపీ) తీవ్రంగా హెచ్చరించింది. ఆ దిశగా ప్రపంచ దేశాలు ఇకనైనా సరైన కృషి చేస్తాయా?పారిస్ వాతావరణ సదస్సు భూతాపం పెరుగుదలను 1.5డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలని పిలుపిచ్చింది. కానీ, మానవ వైఫల్యం మూలంగా ఉష్ణోగ్రతలు అంతకు రెట్టింపు కావచ్చని యూఎన్ఈపీ హెచ్చరించింది. ఇప్పటికే సముద్ర మట్టాలు పెరుగుతుండటం వల్ల అనేక విపత్తులు సంభవిస్తున్నాయి. తరచూ పంటలు దెబ్బతింటున్నాయి. అయినాసరే, గత నవంబరులో బాకూలో జరిగిన కాప్-29 సభ సరైన పరిష్కారాన్ని చూపలేకపోయింది. చమురు, బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను ఉత్పత్తిచేసే దేశాలు, సంస్థలు కలిసి 1,077 మంది లాబీయిస్టులతో కాప్-29లో పైరవీలు చేయించాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించే ప్రయత్నాలు వారు నీరుగార్చారు. వాతావరణ మార్పుల వల్ల సతమతమవుతున్న దేశాల ఇబ్బందులేవీ ప్రధాన చర్చకు రాకుండా అడ్డుకోగలిగారు. సంపన్న, వర్ధమాన దేశాల మధ్య అపనమ్మకాన్ని పెంచడంలో ఈ పైరవీకారులు సఫలమయ్యారు.

ఆశలన్నీ దానిపైనే...

వాతావరణ మార్పుల ప్రభావానికి గురవుతున్న పేద దేశాలు న్యాయం కోసం అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) వైపు చూస్తున్నాయి. పారిస్ వాతావరణ లక్ష్యాలను నెరవేర్చేలా ప్రపంచ దేశాలపై ఐసీజే ఒత్తిడి తీసుకొస్తుందని వనవాటు, ఫిజీ, టువాలు వంటి ద్వీపదేశాలు ఆశిస్తున్నాయి. భూతాపం వల్ల సముద్ర మట్టాలు పెరిగి మునిగిపోయే ముప్పు ద్వీపదేశాలనే ముంచెత్తుతాయి. 'వాతావరణ రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన చట్టపరమైన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉందా? ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమైతే చర్యలు తీసుకోవచ్చా?' అనే అంశాలను ఐసీజే పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇస్తుంది. ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 2023 మార్చిలో పై అంశాలను పరిశీలించాలని కోరిన మీదట ఐసీజే తన పని మొదలుపెట్టింది.కర్బన ఉద్గారాల కట్టడికి సమగ్ర చర్యలు తీసుకోనందుకు స్విట్జర్లాండ్‌ను నిరుడు ఐరోపా మానవ హక్కుల న్యాయస్థానం మందలించింది. వాతావరణ మార్పుల వల్ల ప్రజలు వలస పోవాల్సిన అగత్యం వచ్చిందని కొలంబియా దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. తమ వాతావరణ చట్టాలు భావి తరాలకు రక్షణ కల్పించలేకపోతున్నాయని జర్మనీ ఫెడరల్ రాజ్యాంగ న్యాయస్థానం అంగీకరించింది. సముద్రాలను కర్బన ఉద్గారాల దుష్ప్రభావం నుంచి రక్షించడం ప్రపంచ దేశాల విధి అని అంతర్జాతీయ సముద్ర చట్ట ట్రైబ్యునల్ తీర్మానించింది. వాతావరణ మార్పులు పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమైనవని భారతీయ సుప్రీంకోర్టు సైతం ఉద్ఘాటించింది. కొత్త చమురు బావులవల్ల వాతావరణంపై పడే దుష్ప్రభావాన్ని అంచనా వేసి, నివారణ చర్యలు చేపట్టాలని బ్రిటన్ సుప్రీంకోర్టు స్థానిక ప్రభుత్వాలను ఆదేశించింది. కాబట్టి, వాతావరణ మార్పుల వివాదాలను న్యాయస్థానాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయని స్పష్టమవుతోంది.

చిన్న దీవులకు పెద్ద సమస్య

వాతావరణ మార్పుల వల్ల తక్షణ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది చిన్న వర్ధమాన ద్వీప దేశాలే. వీటిని 'సిడ్స్'గా వ్యవహరిస్తున్నారు. ఉద్గారాలను కట్టడి చేయాలంటూ అవి చాలాకాలంగా పట్టుపడుతున్నా, సంపన్న దేశాలు తమ పంథాను మార్చుకోవడం లేదు. దాంతో 'సిడ్స్' అంతర్జాతీయ న్యాయస్థానాలపైనే ఆశలు పెట్టుకున్నాయి. కర్బన ఉద్గారాలను నియంత్రిస్తామని ప్రపంచ దేశాలు వాగ్దానాలు చేశాయి. వాటిని అమలుపరచేలా చట్టాలు తీసుకురావాలని ద్వీపదేశాలు డిమాండ్ చేస్తున్నాయి.వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో పేద దేశాలకు సంపన్న రాజ్యాలు ఆర్థిక తోడ్పాటు అందించాలనీ, బాధిత జన సమూహాలను రక్షించడం అత్యవసరమని 'సిడ్స్' భావిస్తున్నాయి. అయితే, ఈ అంశాలపై ఐసీజే సలహాలు సూచనలు ఇవ్వగలదే తప్ప, వాటి అమలు కోసం ప్రత్యేక చట్టాలు చేయలేదు. ఈ విషయంలో ఏ దేశానికా దేశమే చట్టం చేయాల్సి ఉంటుంది. అయినాసరే, ఐసీజే మాటకు విలువ ఉంటుందన్నది ద్వీపదేశాల అభిప్రాయం. కర్బన ఉద్గారాల కట్టడి దిశగా ఐసీజే సలహాలను ప్రపంచ దేశాల న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకుని, తమ ప్రభుత్వాలను కార్యాచరణకు దిగాల్సిందిగా ఆదేశించవచ్చు. అంతర్జాతీయ న్యాయస్థాన సలహాలు, మార్గదర్శక సూత్రాలు పౌర ఉద్యమకారుల కార్యాచరణకు స్ఫూర్తినివ్వవచ్చు. అయితే, కర్బన ఉద్గారాలను అత్యధికంగా విరజిమ్ముతున్న అమెరికా, చైనాలు ఐసీజే సలహాలను స్వీకరించడం కష్టమే. అసలు డ్రాగన్ ఏనాడూ ఇటువంటి సలహాలను పట్టించుకున్నది లేదు. భారత్ తన అభివృద్ధి కోసం శిలాజ ఇంధనాలను బాధ్యతాయుతంగా ఉపయోగించుకుంటూనే... పునరుత్పాదక ఇంధన వనరులకు మారాలి. ప్రపంచ దేశాలు చిత్తశుద్ధితో, మానవాళి భవిష్యత్తు పట్ల నిబద్ధతతో ఐసీజే సలహాలను అమలుపరచాలి.

సమష్టి కార్యాచరణ కీలకం

ఐసీజే తీసుకున్న చారిత్రక నిర్ణయాలు ప్రపంచ ప్రమాణాలను మార్చిన సందర్భాలున్నాయి. నికరాగువా, యుగోస్లేవియా యుద్ధాల్లో ఐసీజే నిర్ణయాలు సార్వభౌమత్వానికి హద్దులు నిర్ణయించాయి. మానవతా దృక్పథంతో సాయానికి పురిగొల్పాయి. మానవ హక్కులను కాపాడాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తుచేశాయి. అణ్వస్త్ర నిర్మూలనపై ఐసీజే సూచనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వాతావరణ మార్పుల నుంచి వర్ధమాన, ద్వీప దేశాలకు రక్షణ కల్పించడానికీ, న్యాయం చేయడానికీ ఐసీజే ప్రతిపాదనలు కొత్త ప్రమాణాలను రూపొందించవచ్చు. కాప్-29 సభలో సంపన్న దేశాలు శిలాజ ఇంధనాలకు స్వస్తి చెప్పడానికి నిరాకరించాయి. ఆ ఇంధనాలవల్ల వాటిల్లే దుష్పరిణామాలను ఎదుర్కోవడానికి అవసరమైన సాంకేతికతలను వర్ధమాన దేశాలకు ఇవ్వడానికి కూడా అవి మొరాయించాయి. భారీగా నిధులనివ్వడానికి సాగానం చేయడానికి ధనిక దేశాలు ముందుకురావడం లేదు. భూతాప నిరోధానికి ప్రభుత్వాలు, పౌర సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా కార్యాచరణకు దిగేలా ఐసీజే పురిగొల్పగలిగితే- అదే పెద్ద విజయమవుతుంది.

# కలవర పెడుతున్న కల్తీ ఆహారం !

హైదరాబాద్,భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కర్రీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కర్రీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడులతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటల్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ‌-లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదునుగా అనేకులు హోటల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకలు, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే



వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

న్యూఢిల్లీ, గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతు న్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# పట్టపగలే దోపిడీ దొంగల హల్‌చల్

బెంగళూరు, కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎం డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన బీదర్‌లో చోటు చేసుకుంది. ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలైనట్లు తెలిసింది. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# హైందవ శంఖారావంపై ఆక్రోశం దేనికి!




హైదరాబాద్,హిందువుల ఆచారాలను, హిందువుల గ్రంథాలను, హిందువుల దేవి దేవతలను దునుమాడే స్వాతంత్రం తమకున్నదని కొందరు భావిస్తే, తన మతాన్ని ఇలా అవమానపరచడం తప్పు అని నినదించే హక్కు అనంత శ్రీరామ్‌కు లేదా? అని సాధారణ హిందువు వేసే ప్రశ్న! ఇస్లాం అనుసరించే ప్రజలు మెజారిటీగా ఉన్న దేశాలలో ఇస్లాం మతం గురించి విమర్శలు చేస్తే బ్రతకలేరు. ఇక క్రైస్తవ దేశాలలో ఇంతకంటే భిన్నంగా పరిస్థితి ఉండదు. ఇక కమ్యూనిస్టు పాలన ఉండే దేశాలలో కమ్యూనిస్టు నాయకులను, కమ్యూనిజాన్ని, కమ్యూనిస్టు ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ మాట్లాడితే ఏమి జరుగుతుందో చైనాలో ఉయ్ఘర్ ముస్లిం తెగ ప్రజలను అడిగితే తెలుస్తుంది. మరి హిందుత్వానికి సంబంధించిన విషయాలలో ఇలాంటి పెడ ధోరణి అవసరమా? ఈ విషయంలో హిందువులు రెచ్చిపోతే, సమాజంలో అల్లకల్లోల పరిస్థితులు తలెత్తవా? అనంత శ్రీరామ్ ను అందుకు బాధ్యుడిగా చేయలేము కదా? సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ సినిమా పేరుతో హిందూ సంస్కృతిని, ఆచార సాంప్రదాయాలను హనం చేసిన విషయం ప్రస్తావించడంపై కొందరు దళిత ముసుగు వేసుకుని విపరీతమైన ట్రోలింగ్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హిందుత్వ విషయంలో న్యూట్రల్‌గా ఉన్న హిందువులకు సైతం కోపాన్ని తెప్పిస్తోంది.జనవరి 5న విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన హైందవ శంఖారావంపై కొందరు హిందూ వ్యతిరేకులు ఆగ్రహాన్ని , ఆక్రోశాన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంపై వారికి కోపం రావడానికి కారణం లేకపోలేదు. సాధారణంగా ఈ దేశంలో ఇస్లామిక్ సమాజం ఒక ఆర్గనైజ్డ్ సొసైటీ. క్రైస్తవ సమాజం కూడా ఇందుకు భిన్నమైనదేమీ కాదు. మత ఆచారాలకు సంబంధించి ఈ రెండు కమ్యూనిటీలు ఎంతో పట్టుదలతో, సిస్టమేటిక్‌గా ప్రభుత్వాలను తమ గుప్పెట్లో ఉంచుకుంటాయి. ఇక హిందువులు అని పిలవబడే వాళ్ళు కులాల వారీగా, వర్గాల వారీగా, రాజకీయ పార్టీల వారీగా విడిపోయి, ఒకరిని ఒకరు ద్వేషించుకుంటూ, దూషించుకుంటూ, తమ మత సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, దేవీ దేవతలను అనవసరంగా, అసందర్భంగా వెక్కిరించే వారి పంచన చేరి ఉంటారనేది లౌకికవాద ముసుగు వేసుకున్న హిందూ వ్యతిరేకుల అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని తలకిందులు చేస్తూ, లక్షల సంఖ్యలో హిందువులు తమ సొంత డబ్బుతో హైందవ శంఖారావం కార్యక్రమంలో పాల్గొనడం, ట్రాఫిక్ విషయంలో పోలీసులతో కలిసి, సహకరించుకోవడం, సభాస్థలిలో క్రమశిక్షణను పాటించడం, భోజనాల దగ్గర క్యూ పద్ధతిని తూచా తప్పకుండా ఫాలో కావడం, మండుటెండను సైతం లెక్కచేయకుండా, వక్తలు చెప్పిన మాటలను శ్రద్ధగా ఆలకించడం వంటి విషయాలు హిందూ వ్యతిరేకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి అంటే అతిశయోక్తి కాదేమో!

హైందవ శంఖారావం అసలు లక్ష్యం

వాస్తవంగా ఈ కార్యక్రమం లక్ష్యం ప్రభుత్వ స్వాధీనంలోని దేవాలయాలను ప్రభుత్వ కబంధహస్తాల నుండి విముక్తి చేసి, వాటి నిర్వహణ హిందూ ట్రస్టీల ద్వారా చేపట్టడమే. క్రైస్తవులు, ముస్లింలు తమ మత సంస్థల ఆస్తిపాస్తులను వారే నిర్వహించుకుంటారు. వీటి విషయంలో ప్రభుత్వం వేలు పెట్టడానికి ఆ రెండు సమాజాలు అంగీకరించవు. ఈ తరహాలో హిందూ దేవాలయాలను హిందువులే నిర్వహించుకోవాలి అని హిందువులు కోరుకోవడంలో, ఈ విషయంపై సమావేశం కావడంలో, ఎలాంటి శాసన వ్యతిరేకత లేదు. ఇక వక్తలు ముఖ్యంగా చిన్న జీయర్ స్వామి, కమలానంద భారతి, విరజానంద స్వామి మాట్లాడిన మాటల్లో ఇతర మతాల వారిని దూషించినట్లు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినట్లు వేలెత్తి చూపడానికి ఎటువంటి దాఖలాలు లేవు. ఇక సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ సినిమా పేరుతో హిందూ సంస్కృతిని, ఆచార సాంప్రదాయాలను హననం చేసిన విషయం ప్రస్తావించడంపై కొందరు దళిత ముసుగు వేసుకుని విపరీతమైన ట్రోలింగ్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హిందుత్వ విషయంలో న్యూట్రల్‌గా ఉన్న హిందువులకు సైతం కోపాన్ని తెప్పిస్తుంది.

దేవాలయాలు పునరావాస కేంద్రాలా?

దేవాలయాలు ప్రభుత్వ స్వాధీనంలో ఉండడం వల్ల అవి రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా మారడం, హిందువులు దేవుడి మీద భక్తితో దేవుడికి సమర్పించిన నిధులను దోపిడీ చేయడానికి, అధర్మ కార్యక్రమాలు చేపట్టడానికి అవి కేంద్రాలుగా మారిన విషయంపై సాధారణ హిందువు ఆక్రోశంతో ఉన్నాడు. ఈ ఆక్రోశం ప్రభావమే హైందవ శంఖారావంలో స్థాయి కలిగిన, దృఢ నిశ్చయం, పట్టుదల కలిగిన హిందువుల ఆగమనానికి ప్రముఖ కారణమైందని విశ్లేషకుల అభిప్రాయం. ఈ కార్యక్రమంలో అనేకమంది మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు పాల్గొన్నారు. వారందరూ ధర్మ పరాయణులై, చిత్తశుద్ధితో హిందూ ధర్మ పరిరక్షణ కోసం, హిందూ సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి ప్రయత్నిస్తే భవిష్యత్తులో ఇంత పెద్ద ఎత్తున హిందువులను కలిపే ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉండదేమో! ఇక చివరగా లౌకిక రాజ్యాంగం అమలు చేస్తున్నామని చెప్పుకునే రాజకీయ నాయకులకు ఒక మతానికి సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వం పెత్తనం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం అనే ఆలోచన రాకపోవడమే అంతు పట్టని విషయం. ఈ విషయంలో రాజకీయ నాయకులు తటస్థంగా ఉంటే, హిందువులు మరింతగా సంఘటితం అవుతారనేది అక్షర సత్యం.

## కుంభమేళాలో శ్రీవారికి నిత్యపూజలు

తిరుమల, ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికి లోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష

# దాచనక్కర్లేదు..

న్యూఢిల్లీ,ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం, నిజం బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆ పార్టీ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు.. ఇటీవల మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీపై విమర్శలు గుప్పించారు.. రాజ్యాంగాన్ని కించపరిచేలా.. దేశ స్వాతంత్రపోరాటాన్ని అవమానపరిచేలా భగవత్ మాట్లాడారనీ మండిపడ్డారు. రాజ్యాంగం పునాదుల మీదదేశప్రజలతో కాంగ్రెస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ క్రమంలోనే.. ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. " మన భావజాలం ఆర్ఎస్ఎస్ భావజాలం వలె వేల సంవత్సరాల నాటిది.. అది వేల సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో పోరాడుతూనే ఉంది. మనం.. న్యాయమైన పోరాటం చేస్తున్నామని అనుకోవద్దు. ఇందులో ఎలాంటి న్యాయమూ లేదు. బిజెపి లేదా ఆర్ఎస్ఎస్ అనే రాజకీయ సంస్థతో పోరాడుతున్నామని మీరు విశ్వసిస్తే, ఏమి జరుగుతుందో మీకు అర్థం కాదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోపాటు.. భారత రాష్ట్రంతో పోరాడుతున్నాం." అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీపైనే కాకుండా భారత రాష్ట్రంపై కూడా పోరాడుతోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది..ఆ పార్టీ నేత అమిత్ మాల్వియా రాహుల్ వీడియోని Xలో షేర్ చేశారు. రాహుల్ ఇప్పుడు భారత రాజ్యానికి వ్యతిరేకంగా బహిరంగంగా యుద్ధం ప్రకటిస్తున్నారని ఆయన రాశారు. అదే సమయంలో, కాంగ్రెస్ అసలు నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశారని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.

జేపీ నడ్డా ఫైర్..

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'ఇకపై దాచాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్‌లోని అసహ్యాకరమైన నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశాడు. తాను భారత రాష్ట్రంపై పోరాడుతున్నానని.. దేశానికి తెలిసిన విషయాన్ని స్పష్టంగా చెప్పినందుకు రాహుల్ గాంధీని నేను అభినందిస్తున్నాను..రాహుల్ గాంధీ,ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండి పడ్డారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం



అమరావతి: 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. 'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు 'గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్ఆర్బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్ఆర్బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ ల పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గో÷-డలెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. 'నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ప్యామిలీ సాధనే లక్ష్యమన్నారు.

## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

బెంగళూరు,భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్ఎల్‌వీ÷-లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన పక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.

## కేసీఆర్ కు బ్యాడ్ టైమ్..

హైదరాబాద్, కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడానికి పార్టీ పేరును కూడా మార్చేసి హడావుడి చేశారు.. తీరా చూస్తే మాజీ ముఖ్యమంత్రిగా ఫాంహౌస్‌కే పరిమితమై పోయారు. నేషనల్ పాలిటిక్స్ అంటూ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేసిన ఆయన పార్టీకి లోక్‌సభలో అసలు ప్రాతినిధ్యమే లేకుండా పోయింది.. ఇక మధ్యతో గారాల కూతురు కవిత అరెస్టు ఆయన్ని మరింత కుంగతీసింది.. ఇక ఇప్పుడు కొడుకు కేటీఆర్ వంతు వచ్చింది.. కారు రేసు కేసులో సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలిందాయనకి బాలు హైకోర్టుకే చేరడంతో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టడమే మిగిలి ఉందంటున్నారు.. కోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఆయన్ని ఈడీ విచారణకు పిలవడం గులాబీ శ్రేణుల్లో ఉత్కంఠ రేపుతోంది.ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ పేరులో నుంచి తెలంగాణను తీసేసి జాతీయ రాజకీయాలంటూ బీఆర్ఎస్‌ను ప్రకటించిన కేసీఆర్‌కు అప్పటి నుంచి ఏదీ కలిసి రావడం లేదు.. వరస ఓటములతో కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా దెబ్బ తినడంతో గులాబీ బాస్ ఫాంహౌస్ వదిలి బయటకు రావడమే మానేశారు.. ఈ పరాభవాల భారం చాలదన్నట్లు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్యలో కల్వకుంట్ల ఇంటి ఆడపడుచు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఆయన్ని మరింత కుంగతీసారంటున్నారు.లిక్కర్ కేసులో కవితకు బెయిల్ వచ్చిందన్న మురిపెం కేసీఆర్‌కు తీరక ముందే ఆయన కొడుకు కేటీఆర్ కారు రేసులో ఇరుక్కున్నారు %ొ% ఫార్ములా ఈ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఏమాత్రం పెంచారో కాని .. ఆ రేసుకు సంబంధించి జరిగిన అవినీతి కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇరుక్కుని ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అయితే మొదట్లో ఆ కేసు, తన అరెస్టుకు సంబంధించి కేటీఆర్ ధీమాగానే స్టేట్‌మెంట్లు ఇచ్చారు.. తాను ఏ కేసులకు భయపడేది లేదని.. అవసరమైతే అరెస్ట్ చేసుకున్నా పర్లేదని గతంలోనే ప్రకటించారు. ప్రతి విషయంలో అనుమతి ఇచ్చింది.. సంతకం చేసింది తానే అని స్పష్టం చేశారు. ఈ-రేసింగ్ సమయంలో మున్సిపల్ శాఖ మంత్రిగా తానే ఉన్నానని, FEOకు డబ్బులు చెల్లించడం వాస్తవమే అన్నారు. అది హైదరాబాద్ పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు తీసుకున్న నిర్ణయమని ఘనంగా ప్రకటించుకున్నారుఫార్ములా ఈ రేస్ వ్యవహారం అంతా తన ఆదేశాల ప్రకారమే జరిగిందని%ొ%ఇందులో ఎలాంటి పొరపాట్లు లేవని మొదట్లో మాజీమంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు . తాను చెప్పినట్లే అధికారులు చేశారని..అధికారులకు దీంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. కానీ.. ఆ మాటలు చెప్పిన కొన్ని రోజుల్లోనే ఆయన ప్లేట్ ఫిరాయించారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో ఏదైనా నిబంధనల ఉల్లంఘన ఉంటే అది అధికారులు చూసుకోవాలి కానీ%ొ%మంత్రిగా ఉన్న తనకు ఏమి సంబంధం అంటూ కోర్టులో దాఖలు చేసిన రిప్లై అఫిడవిట్‌లో పేర్కొన్నారట. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత అసలు తనకు ఎలాంటి అధికారాలు ఉండవని.. అలాంటప్పుడు ఈ విషయంలో తన పాత్ర ఏమి ఉంటుందని పేర్కొన్నారట..ఆ క్రమంలో తనపై పెట్టిన కేసు కొట్టివేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.. అయితే ఆయనకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దీంతో క్వాష్ పిటిషన్‌ను కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. కార్ రేసు కేసులో హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను వేశారు. అయితే ఈ వ్యవహారంలో సుప్రీంలో కేటీఆర్‌కు నిరాశే ఎదురైంది. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది.విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టం ఎలా వర్తిస్తుందని వాదించారు. అయితేహైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేయడంతో.. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది.అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది.గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించింది. ఆ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు

## బాలీవుడ్ నవాబ్ సైఫ్ ఆస్తులు ఎన్ని వేల కోట్లో తెలుసా..?



ముంబై: ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ పేరు హాట్ టాపిక్ అవుతుంది.. ఈరోజు ఆయన పై హత్యాప్రయత్నం చేశారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. హీరో సైఫ్ అలీ ఖాన్ పై కత్తితో దాడి చెయ్యడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దుండగులు ఆరుసార్లు సైఫ్ ను కత్తితో పొడవడంతో వెన్నెముకలో కత్తి దిగింది. సర్జరీ చేసి కత్తిని తొలగించినట్టు తాజాగా విడుదల చేసిన హెల్త్ బులిటెన్ లో వైద్యులు పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం సైఫ్ అలీ ఖాన్ ను పెద్ద ప్రమాదం తప్పింది. ఆయన ప్రాణాలతో బయట పడ్డారు. ఇక ఈ దాడిని ఎవరు చేశారు? ఎందుకు చేశారు? అనే విషయం పై పోలీసులు విచారణ జరుగుపుతున్నారు.. అయితే ఈ విషయం పక్కన పెడితే ఇప్పుడు మరో విషయం హాట్ టాపిక్ అవుతుంది.. ఆయనకు ఎన్ని వేల కోట్లా ఆస్తులు ఉన్నాయి.. ఆస్తుల కోసమే గొడవలు జరుగుతున్నాయా అని చర్చ నడుస్తుంది.. ఆయన ఆస్తుల వివరాల గురించి ఒకసారి వివరంగా తెలుసుకుందాం..

సైఫ్ ఆలీ ఖాన్ పై దాడి..

బాలీవుడ్ సీనియర్ హీరో సైఫ్ అలీఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో వందల సినిమాలతో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఆయన సినిమాల పరంగానే కాదు.. పలు వాణిజ్య ప్రకటనలలో కనిపిస్తూ అందరికి దగ్గరయ్యారు. అయితే ఆయన పై దాడి జరగడం పై సినీ ఇండస్ట్రీలోని ప్రముఖులు షాక్ అవుతున్నారు. అంత పెద్ద హీరోకు ఇలా జరగడం పై ఆయన ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తులు గురించి ఓ న్యూస్ ఇండస్ట్రీలో వినిపిస్తుంది.. సైఫ్ ఫ్యామిలీ గురించి ఆస్తుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

సైఫ్ ఆస్తుల వివరాలు..?

బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ ఒక రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి.. నవాబుల కుటుంబం నుంచి ఆయన ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. తండ్రి పేరు మన్సూర్ అలీఖాన్ పటౌడీ.. ఆయన తండ్రి మాజీ క్రికెట్ ఆటగాడు. ఎన్నో మ్యాచ్లలో ఆడి తన సత్తా నిరూపించుకున్నాడు. ఇండియా తరపున స్టార్ క్రికెటర్స్ లో ఈయన ఒకరని చెప్పాలి.. తల్లి షర్మిలా ఠాగోర్.. ఒక బాలీవుడ్ నటి.. హిందీలో పలు చిత్రాల్లో హీరోయిన్ గా నటించిన ఆమెను సైఫ్ తండ్రి మన్సూర్ అలీఖాన్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.. తండ్రి అంటే సైఫ్ కు చాలా ప్రేమ. అయినా కోసమని సైఫ్ కరిన ఒక క్రికెట్ టీం ని కొనుగోలు చేశారు. 2024లో మార్చిలో జరిగిన లీగ్ వారి జట్టు విజయం సాధించి చాంపిన్ గా నిలిచింది.. సైఫ్ సినిమాలే కాకుండా పలు వ్యాపారాల్లో కూడా డబ్బులు ఇన్వెస్ట్ చేసి కోట్లల్లో లాభాలను పొందాడు. ఇక ఈయనకు వారసత్వంగా వస్తున్న ఆస్తులు 1200 కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.. ఎనిమిది వందల కోట్ల విలువచేసే ఖరీదైన ప్యాలెస్ కూడా ఈయనకు ఉంది. సినిమాల్లో సంపాదించింది పలు వ్యాపారంలో సంపాదించింది కలిపి మొత్తం 2, 3 వేల కోట్లకు పైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.. అటు సైఫ్ భార్య కరీనాకపూర్ కూడా సినిమాలతో బాగానే సంపాదించింది.. తెలిసినవి కొన్ని ఆస్తులు అయితే తెలియనివి చాలా ఉంటాయని ఆయన సన్నిహితులు కూడా చెప్తున్నారు. మొత్తానికి సైఫ్ అలీ ఖాన్ వేలకోట్లకు అధిపతి అని తెలుస్తుంది.. ప్రస్తుతం ఆయనపై ఎవరు దాడి చేశారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఇది కావాలని చేశారా లేదా ఎవరైనా దుండగులు చేశారన్న విషయం తెలియాల్సి ఉంది..

### మాజీ మంత్రి జ్యోతిప్రియాకు బెయిల్ మంజూరు

కోల్‌కతా, పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌కు కోల్‌కతాలో మనీల్యాండరింగ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రజా పంపిణీ స్కీమ్‌లో జరిగిన స్కామ్‌లో 14 నెలలుగా మాలిక్ జైలుశిక్ష అనుభవించారు. 50 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు 25వేల బాండ్‌పై సాక్షి సంతకాలు చేసిన తర్వాత బెయిల్ మంజూరీ చేశారు. 2023 అక్టోబర్ 27వ తేదీన మాలిక్‌ను ఈడీ అరెస్టు చేసింది.

## పాతపాటే పాడిన మాజీమంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కెటిఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు.ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్న సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా ఈ కామెంట్స్ చేశారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. ఞాష్ట్ర ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృధా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'డిస్మిస్డ్ యాజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు. కాగా, ఈడీ విచారణకు హాజరయ్యే ముందు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అన్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో ఒకటి. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ నగరాన్ని కీర్తించారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. తప్పు లేకపోయినా ఏదో కాలం వెల్లదీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. త్వరలోనే తప్పకుండా నిజం తెలుస్తుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ పర్యటన..

హైదరాబాద్,రాష్ట్రంలో రాబోతున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు పోవాల్సిన అంశంపై వివరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో లేదా రెండో వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణకు రానున్నట్లు తెలిపారు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. ఖమ్మం లేదా సూర్యాపేటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెలఖారు వరకు నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్ల చైర్మన్ల పదవులు భర్తీ చేయాలని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సూచించినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు.జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ మంత్రులతో ఢిల్లీలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ సమావేశం అయ్యారు. గంటనర్న పాటు జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం, మంత్రులు ఉత్తమ్, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.'ప్రధానంగా పీసీసీ కార్యవర్గ కూర్పు, విధివిధానాల మీద వారు దిశానిర్దేశం చేయడం జరిగింది. అదే విధంగా కాస్ట్ సెన్సస్ జరుగుతున్న తీరు తెన్నులు, కాస్ట్ సెన్సస్ పూర్తైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగింది. దాంతో పాటు ప్రధానంగా రాష్ట్రంలో రాబోతున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు పోవాల్సిన అంశంపై వివరించారు.మంత్రులు ఇంఛార్జ్ గా ఉన్న జిల్లాలలో నిరంతరం పర్యటించి అక్కడున్న ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు నియోజకవర్గాల వారీగా మీటింగ్ లు పెట్టి కార్యకర్తలకు అందుబాటులో ఉండాల్సిందిగా మంత్రులకు సూచించడం జరిగింది. గ్రామస్థాయిలో, క్షేత్రస్థాయిలో ఉన్నవారికి పట్టం కట్టాల్సిందిగా.. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పొజిషన్ ను బలోపేతం చేస్తూ వారికి వచ్చే ఎన్నికల నాటికి సీఈసీలో పిలవడం జరుగుతుంది. కాబట్టి సమర్థవంతమైన నాయకులను డీసీసీలో అధ్యక్షులుగా నియమించుకోవాల్సిందిగా సూచించారు.రాహుల్ గాంధీ తెలంగాణ టూర్ పైనా చర్చించడం జరిగింది. ఫిబ్రవరి ఫస్ట్ వీక్ లేదా సెకండ్ వీక్ లో రాహుల్ తెలంగాణకు వస్తారు. సూర్యాపేటలో లేదా ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉంటుంది' అని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు




న్యూఢిల్లీ,ఆర్థికంగా నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేం దుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ఎ÷-లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు సమాచారం. రూ. 11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ఎ÷-లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్టు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇక ఆర్థిక ప్యాకేజీపై కేంద్రం అధికారిక ప్రకటన వెలువడితే సంస్థతో పాటు ఉద్యోగుల ఆర్థిక కష్టాలు తొలగినట్టే. నాలుగు నెలలుగా జీతాలు లేవంటూ విశాఖ ప్లాంట్ అధికారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిశారు. వితంతువులకు పెన్షన్లు కూడా అందడం లేదని సీఎస్‌కు వినతి పత్రం అందజేశారు. విశాఖ ఉక్కు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ప్రభుత్వం తక్షణమే చేయవలసిన సాయం గురించి సీఎస్‌ను కోరారు. పెద్ద ఎత్తున చేపట్టిన అమరావతి నిర్మాణానికి, పేదల ఇళ్లకు నాణ్యమైన విశాఖ ఉక్కును వినియోగించేలా చూడాలని కోరారు. సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెలకు రూ. 500 కోట్లు చొప్పున నాలుగు నెలలు అడ్వాన్సుగా ఇచ్చేట్లు ఒప్పించాలని అభ్యర్థించారు. ఇక విశాఖ ఉక్కును కష్టాల నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం మంచి ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని యోచిస్తోందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇటీవలే పేర్కొన్నారు. 7.5 మిలియన్ టన్నుల సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ఎ÷-లాంట్.. ఇటీవల కాలంలో ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. పేరుకుపోతున్న అప్పులు, కార్యకలాపాల నిర్వహణకు అడ్డంకులు, అంతర్జాతీయ మార్కెట్లో ఎదురుగాలుల కారణంగా సంస్థ ఇక్కట్ల పాలైంది. అయితే, సంస్థను ఆదుకునేందుకు ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని స్టీల్ సెక్రెటరీ సందీప్ పౌండ్రిక్ ఇటీవల జాతీయ మీడియాకు తెలిపారు.

# ఖరీదైన కార్లు పెట్టుకొని సైఫ్ ను ఆటోలో తీసుకొచ్చిన కొడుకు..

ముంబై:మునుపెన్నడూ లేని విధంగా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై కత్తిదాడి జరిగింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో దుండగులు పడడం చాలా కష్టం. టైట్ సెక్యూరిటీ ఉంటుంది, సీసీ టీవీ కెమెరాలు ఉంటాయి. కానీ, వాటన్నింటిని దాటుకుని ఇద్దరు దొంగలు.. సైఫ్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో అందరూ నిద్రపోతున్న సమయంలో ఇద్దరు దొంగలు సైఫ్ ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడబోయారు. ఆ సమయంలోనే సైఫ్ వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా.. కత్తితో అతనిపై దాడికి పాల్పడ్డారు. ఇక దాడి అనంతరం సైఫ్ అరుపులు విని పరిగెత్తుకుంటూ వచ్చిన కొడుకు ఇబ్రహీం రక్తంతో ఉన్న తండ్రిని చూసి వెంటనే హాస్పిటల్ కు తరలించాడు. ఒక ఆటోలో సైఫ్ ను తీసుకొని లీలావతి హాస్పిటల్ కు వెళ్లారు. సైఫ్ ను ఆటోలో హాస్పిటల్ కు తీసుకెళ్లిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అదేంటి.. ఇంతపెద్ద సెలబ్రిటీలు .. వీరి ఇంట్లో ఒక్క కారు కూడా లేదా.. ? అనే అనుమానం నెటిజన్స్ నుంచి వస్తుంది. సైఫ్ కు ఒకటి కాదు 5 లగ్జరీ కారులు ఉన్నాయి. కానీ, ఆయనను కారులో తీసుకువెళ్లకపోవడానికి కారణం.. అర్ధరాత్రి 3 గంటలు కావడం.. అందుబాటులో డ్రైవర్ లేకపోవడం ఒకటి అయితే.. కార్లు సెల్లార్లో ఉండడంతో వెంటనే వెళ్లి వాటిని తీసుకురాలేకపోయారట. పైనుంచి సైఫ్ ను కిందకు తీసుకొచ్చిన ఇబ్రహీం వెంటనే రోడ్డు మీదకు పరిగెత్తి అక్కడ కనిపించిన ఆటోను ఇంటికి తీసుకొచ్చి.. తండ్రిని హాస్పిటల్ కు తీసుకెళ్లారట. అసలు ఈ ఘటన ఎలా జరిగింది అంటే.. సైఫ్ ఇంట్లో చోరీ చేయాలనుకున్న ఇద్దరు దుండగులు ముసుగులు వేసుకొని.. ముందురోజే సైఫ్ ఇంట్లో దాక్కున్నారు. ఇక అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో అందరూ గాఢ నిద్రలో ఉన్నప్పుడు సైఫ్ చిన్న కొడుకు జేహ్ రూమ్ లోకి చొరబడ్డారు. వారిద్దరిని చూసిన జేహ్ కేర్ టేకర్ గట్టిగ కేకలు వేయగా.. సైఫ్ ఆ రూమ్ లోకి వచ్చాడు . వెంటనే దుండగులు సైఫ్ ను చూసి భయపడి అతనిపై కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సైఫ్ కు ఆరుచోట్ల గాయాలయ్యాయి. ఇక సైఫ్ ను కొడుకు ఇబ్రహీం



వెంటనే లీలావతి హాస్పిటలకు తరలించడం జరిగింది. సైఫ్ కు సర్జరీ చేసిన వైద్యులు ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పుకొచ్చారు. ఇక ఈ దాడి మొత్తం ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసింది. దీంతో పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకున్నారు. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ దయా నాయక్ ఈ కేసు కోసం రంగంలోకి దిగాడు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న పోలీసులు త్వరలోనే నిందితులను పట్టుకోనున్నట్లు తెలిపారు.

### మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్,మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం

# హమాస్‌తో డీల్.. నెతన్యాహు వ్యాఖ్యల అర్థమేంటి?

జెరూసలేం: ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం ముగింపు దశకు చేరుకుంది. అనూహ్యంగా గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చాయి. కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందన్నారు. ఈ సమయంలో ఏదైనా జరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఇది పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఇదే సమయంలో నెతన్యాహు.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గాజాలో నిర్బంధించబడిన ఇజ్రాయెల్ బందీల విడుదలకు ఒప్పందం కుదుర్చుకోవడంలో సహాయం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారని ఆయన కార్యాలయం తెలిపింది. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో గాజాలో నిరాశ్రయులైన వేలమంది తిరిగి కోలుకోవడానికి, ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున మానవతా సహాయం అందడానికి వీలు కలుగుతుంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. కొన్నినెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరు పక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి. ఈ ఒప్పందానికి అమెరికా మొదటి నుంచి మద్దతుగా ఉంది. ఒప్పందం



ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు. ఇక, అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లో ప్రవేశించి 1200 మంది ఆ దేశ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా యుద్ధం ప్రారంభమైంది. ఈ ?క్రమంలో హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. భారీగా ఆస్తి నష్టం జరిగింది. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయలయ్యారు.

# టార్గెట్ జగన్..! చంద్రబాబు,పవన్ మాస్టర్ ప్లాన్..!




అమరావతి,పట్టుబట్టి గెలిచాం. రాజకీయ ప్రత్యర్థి ఇలాఖలో పాగా వేశాం. ఇక సీమ మనకు కంచుకోటగా మారాల్సిందే. జగన్‌కు అంతో ఇంతో బలమున్న రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకోనివ్వద్దంటూ స్కెచ్ వేస్తోంది కూటమి. అందుకే జగన్ టార్గెట్‌గానే పవన్ దూకుడు పెంచుతున్నారు. వైసీపీ అధినేత కోటరీని వెంటాడుతున్నారు సేనాని. అభివృద్ధి పేరుతో చంద్రబాబు సీమవాసుల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాయలసీమ కూటమికి అడ్డాగా మారబోతుందా.? ఆ నాలుగు జిల్లాల్లో వైసీపీని కోలుకోకుండా చేయడంలో బాబు, పవన్ సక్సెస్ అవుతారా.?

**రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని డిసైడ్..**

మొన్నటి ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించాం. అందరి అంచనాలను తలకిందులు చేసి రాయలసీమలో సత్తా చాటాం. ఇక సీమను వదలొద్దంటూ ఫిక్స్ అయిపోయిందట కూటమి. ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్..రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయ్యారట. అందుకు ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు రాజకీయాలపై పైచేయి సాధించే ఎత్తులు వేస్తున్నారట.

**జగన్ బలం రాయలసీమలోనే..**

ఇప్పటికీ వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ బలం ఎక్కడుందంటే..రాజకీయ అవగాహన ఉన్న వాళ్లు టక్కున చెప్పేది రాయలసీమ అనే. రాయలసీమ నాలుగు జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా మ్యాజిక్ ఫిగర్ 88 సీట్లు. అందులో సగానికంటే ఎక్కువ సీట్లు రాయలసీమ రీజియన్‌లోనే ఉన్నాయి.

**వైసీపీని రాయలసీమలో కోలుకోలేని దెబ్బ కొట్టాలని ప్లాన్..**

2024 ఎన్నికల్లో రాయలసీమలో వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఆ నాలుగు జిల్లాల్లో వైసీపీని దాదాపుగా జీరో చేసి పారేసింది కూటమి. కానీ ఆ పార్టీ మళ్లీ పుంజుకుంటే రాయలసీమలో స్వీప్ చేయడం కష్టం కాదన్న అభిప్రాయాలు ఉన్నాయి. రాయలసీమలో తిరిగి పట్టు సాధించి నెల్లూరు, ఒంగోలులో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకున్నా..కోస్తా జిల్లాల్లో ఏ మాత్రం అనుకూలత పెరిగినా మరోసారి జగన్ సీఎం అవడం పక్కా అన్నది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అందుకే వైసీపీని రాయలసీమలోనే కోలుకోలేని దెబ్బ కొట్టాలని భావిస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. టీడీపీ అధినేత చంద్రబాబు అయితే చాణక్య వ్యూహాలనే అమలు చేస్తున్నారట. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడినా ఒంటరిగా పోటీ చేసి నలభై శాతానికి తక్కువ కాకుండా ఓట్ షేర్ దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే సీఎం చంద్రబాబు ఇప్పటినుంచే 2029 ఎన్నికల కోసం పక్కాగా ప్లాన్ చేస్తున్నారట. జనసేన, బీజేపీతో కలిసి రాబోయే ఎలక్షన్స్‌ను ఫేస్ చేయాలని ఫిక్స్ అయిన చంద్రబాబు అందుకు తగ్గట్లుగా సర్వం సిద్ధం చేసుకుంటున్నారట.

**పవన్ ద్వారా రాయలసీమ యూత్‌ను ఆకట్టుకునేలా వ్యూహం..**

సీమలో జనసేన ప్రభావం ఉందని నమ్ముతున్నారట చంద్రబాబు. పవన్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌కు టీడీపీ, బీజేపీ ఓట్లు యాడ్ అయితే మళ్లీ ప్రభంజనమే అని లెక్కలు వేసుకుంటున్నారట. రాయలసీమ యూత్‌ను ఆకట్టుకునేలా పవన్‌ను అస్త్రంగా వాడాలని డిసైడ్ అయ్యారట బాబు. అలాగే బలమైన సామాజిక వర్గం కూడా గ్లాస్ పార్టీకి అండగా ఉంది. దాంతో వచ్చే ఎన్నికల్లోనూ ఇదే రకమైన థియరీని అమలు చేయాలని ఎత్తులు వేస్తున్నారట.

**పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు..**

పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు చేస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. ఈ మధ్యే కడప వెళ్ళి మరీ ఎంపీడీవో మీద జరిగిన దాడిని ఖండించి వచ్చారు. ఏకంగా రాయలసీమలోనే క్యాంప్ ఆఫీస్ పెడతానంటూ ప్రకటించేశారు. రాయలసీమ మీ జాగీరు కాదు.. గూండాగిరి చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు పవన్. లేటెస్ట్‌గా కర్నూలు జిల్లాలో వెళ్లి డే లాంగ్ ప్రోగ్రాం పెట్టుకుని గ్రీన్ కో ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. త్వరలో కడపలో పర్యటించి.. సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నాయని ఆరోపిస్తున్న అటవీ భూములను పరిశీలిస్తారట. సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా చేస్తామంటున్నారు. వాటర్ రిసోర్స్ మీద ఫోకస్ పెట్టి..కరువు ప్రాంతంగా పేరున్న సీమలో పచ్చని పంటలు పండేలా చేయాలని భావిస్తున్నారట. గతేడాది గోదావరి, కృష్ణా నదీ జలాలు దాదాపు 6వేల టీఎంసీలు సముద్రంలో వృథాగా కలిసిపోయాయని..ఏపీ ప్రజలు అందులో 350 టీఎంసీలు మాత్రమే వాడుకోగలిగారని అంటున్నారు చంద్రబాబు. సముద్రంలో కలిసే నీళ్లు వ్యవసాయానికి ఇతర అవసరాలకు వాడుకుంటే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని..ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు.

**వైసీపీని దెబ్బకొట్టాలంటే అక్కడ పవన్ దూకుడు అవసరం..!**

ఇదంతా ఎందుకు అంటే వైసీపీని రాజకీయంగా నిలువరించడానికేనన్న చర్చ జరుగుతోంది. రాయలసీమలో టీడీపీ బలానికి తోడు జనసేన కూడా తోడైతే మరోసారి సీమలో ఎదురు ఉండదని ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని అంటున్నారు. అంతేకాదు వైసీపీని దెబ్బ తీయాలంటే అక్కడ పవన్ దూకుడు అవసరమని చంద్రబాబు భావిస్తున్నారట. ఇక గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, కృష్ణా గుంటూరు జిల్లాల్లో తమకు రాజకీయ ఆధిపత్యం ఉందని భావిస్తోంది కూటమి. అందుకే వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్‌గా ఉన్న రాయలసీమలోనే పాగా వేస్తే.. వైసీపీ ప్రభావం మిగిలిన ప్రాంతాల మీద పడకుండా ఉంటుందని ముందస్తు వ్యూహాలను అమలు చేస్తున్నారట టీడీపీ అధినేత. చంద్రబాబు, పవన్ వ్యూహాలు ఎంత వరకు ఫలిస్తాయి.. రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకోకుండా చేయడంలో కూటమి సక్సెస్ అవుతుందా లేదా అనేది వేచి చూడాలి మరి.

# మహాకుంభమేళాలలో భారీగా తరలివస్తున్న భక్తులు



ప్రయాగ్‌రాజ్, భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మఠాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు. శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు. 35 మంది మహామండలేశ్వరులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది. నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. జుట్టులో పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది.

### కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

హైదరాబాద్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది.

# ఆనాటి ఫిరాయింపులపై ఎందుకు మాట్లాడరు

హైదరాబాద్,పార్టీ ఫిరాయింపులపై మాట్లాడేందుకు హరీష్ రావుకు కొంచెమన్నా సిగ్గుండాలని హరీష్ రావుపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు చేసిన పార్టీ ఫిరాయింపులు, విలీనాలు మర్చిపోయారా అని నిలదీశారు. హరీష్ రావు గతంలో చేస్తున్న దానికి ఇప్పుడు చేస్తున్నాదానికి ఏమైనా పొంతన ఉందా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏడుగురు శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాలని హరీష్ రావు అంటున్నారు.. మరీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ఆయన ఎందుకు మాట్లాడలేదని సూటిగా ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయంలో ప్రతిపక్షం లేకుండా చేసి మీ పార్టీలో విలీనం చేసుకుని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలు చేయడంపై మండిపడ్డారు. కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని ఆరోజు ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసింది మీరు కాదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలు హర్షిస్తుంటే



చూసి తట్టుకోలేకపోతున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పరిపాలనను మీరు.. మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. ప్రజా ప్రభుత్వాన్ని బలపరచాలని మీ పార్టీ ఎమ్మెల్యేలు మా కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com